www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



7 లో..

## శ్రీరాముని ఆదర్శంగానే ఆపరేషన్ సిందూర్

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

"రాముడికి, ధర్మానికి అండగా నిలిచిన వారు దేశానికి సేవ చేస్తూనే ఉన్నారు. అయితే విశ్వాస మార్గానికి అడ్డంకులు సృష్టించిన వారు వెనుకబడిపోయారు," అని సింగ్ హెచ్చరించారు.

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 02, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 222 | పేజీలు: 08 | వెల: 5/-

# కొత్త ఆశలతో..కొత్త ఏడాదిలోకి ప్రవేశం



## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముర్ము, మోడీ

న్యూఢిల్లీ,జనవరి1 (వార్త వేదిక సూర్య): పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా మిగతా 2లో..



## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

- భారీగా సాగిన మద్యం అమ్మకాలు
- డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

హైదరాబాద్, జనవరి1 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. మిగతా 2లో..



## తెలంగాణ విద్యావిధానంలో భాగస్వామ్యం చేయాలి

- మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సిఈవో వినతి

హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్‌వర్క్ ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన మిగతా 2లో..







## సందడిగా లోక్‌భవన్

### గవర్నర్‌కు సిఎం, మంత్రుల శుభాకాంక్షలు

హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య): న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్ఛం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలకు న్యాయ వ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు మంత్రులు మిగతా 2లో..

## గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన..!

### ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్
### కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం

హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ మిగతా 2లో..



## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

- పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు

హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య): ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణ మిగతా 2లో..





## వినూత్నంగా సిపి న్యూ ఇయర్ వేడుకలు

- వృద్ధాశ్రమంలో వృద్ధులకు పరామర్శ
- నటి పావలా శ్యామలకు ఆత్మీయ పలకరింపు

హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య): నూతన సంవత్సర వేడుకలను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వినూత్నంగా జరుపుకొన్నారు. ఓ వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను పరామర్శించారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. నూతన సంవత్సర వేడుకలంటే కేవలం సంబరాలు, హంగులే కాదు.. ఆత్మీయతను మిగతా 2లో..

### నదీ జలాలపై అవగాహన లేని సీఎం

## మాకు ఉపన్యాసాలు ఇస్తారా?

- మేము మీ దగ్గర ఏమి నేర్చుకోవాలి? చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా?
- మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా?
- సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా?
- వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా?
- కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా? అంటూ కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు
- సభలో సమాన హక్కులు ఇవ్వండి ? పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలి
- అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు ఇదే కాంగ్రెస్ పార్టీ సభను బాయ్‌కాట్ చేసింది
- ఇది పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని ఆరోపించిన విషయాన్ని గుర్తు చేసిన కేటీఆర్
- మీడియాతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు కూడా అదే అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు (కేటీఆర్) డిమాండ్ చేశారు.

తెలంగాణ భవన్‌లో ఈరోజు మీడియాతో మాట్లాడిన కేటీఆర్, సభలోకి అడుగుపెట్టిన తర్వాత ముఖ్యమంత్రి, సాధారణ సభ్యుడు అనే తేడా ఉండదని, 120 మంది శాసనసభ్యులకు సమాన హక్కులు ఉంటాయని స్పష్టం చేశారు. మేము అడిగింది చాలా సింపుల్, "మీరు మీ వెర్షన్ చెప్పండి, మేము మా వెర్షన్ చెబుతాం. మాకు కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వండి అని మాత్రమే కోరుతున్నాం. మేము ప్రధాన ప్రతిపక్షం. గత పదేళ్లలో తెలంగాణ వ్యవసాయాన్ని, సాగునీటిని ఎక్కడి నుంచి ఎక్కడికి తీసుకెళ్లామో సభలో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం" మిగతా 2లో..



### జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యపై

## అసెంబ్లీలో ప్రశ్నిస్తాం

- జీవో 252 సవరణకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తాం
- జర్నలిస్టులను విడదీసే రెండు కార్డుల విధానం సరికాదు
- మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే ప్రతినిధులు ఈరోజు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావుని హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు హరీష్ రావు దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. గతంలో ఉన్న జీవో 239 ప్రకారం సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులు లభించేవని, కానీ నూతన జీవో 252 వల్ల దాదాపు 13 వేల మంది జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ముఖ్యంగా డెస్క్, బ్యూరో జర్నలిస్టులంటూ విభజించి, రెండు కార్డుల విధానాన్ని మిగతా 2లో..



## న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

- స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి

న్యూఢిల్లీ,జనవరి1 (వార్త వేదిక సూర్య): నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మిగతా 2లో..

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్

సిద్దిపేట,జనవరి1 (వార్త వేదిక సూర్య): పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎలాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను మిగతా 2లో..



## పాలమూరుపై ఉత్తమ్ ప్రజెంటేషన్

- ప్రాజెక్టు పూర్తి చేయాలంటే 80 వేల కోట్లు కావాలని వెల్లడి
- 27వేల కోట్లు ఖర్చేచేశామన్న బిఆర్ఎస్ తట్టెడు మట్టి ఎత్తలే
- కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్, తదితరులు



హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య): పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కొత్త ఆశలతో..కొత్త ఏడాదిలోకి ప్రవేశం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలని.. మరింత బలైమన, సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నట్లు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నట్లు –ప్రధాని మోదీ వెల్లించారు. అలాగే పలువురు కేంద్రమంత్రులు తమ సందేశాన్ని తెలిపారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సందడిగా లోక్‌భవన్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ గవర్నర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు గవర్నర్ కు విషెస్ చెప్పారు.

# వినూత్నంగా సిపి న్యూ ఇయర్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

పంచుకోవడం, బాధ్యతను గుర్తుచేసుకోవడం. ఇదే సంకల్పంతో ఈ ఏడాది తొలి రోజును నిరాడంబరంగా, సేవా దృక్పథంతో ప్రారంభించాను. సహచర పోలీసు అధికారులతో కలిసి కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించడం, అక్కడి 48 మంది పెద్దల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆనందాన్ని కలిగించింది. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామల గారిని పరామర్శించాను. కష్టకాలంలో ఉన్న ఆమెను ఆదుకుని, ఈ హెల్త్‌కేర్ సెంటర్‌లో చేర్పించిన తిరుమలగిరి ఏసీపీ రమేష్ చొరవ అభినందనీయం అని ప్రశంసించారు. గత 18 ఏళ్లుగా వేల మందికి ఉచిత వైద్యం, ఆశ్రయం కల్పిస్తున్న డాక్టర్ రామకృష్ణ సేవ స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా నాదొకటే విన్నపం.. వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి. మనల్ని కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రుల రుణం ఎంత సేవ చేసినా తీరనిది. ఆధునిక జీవనశైలి, ఒత్తిళ్ల సాకుతో వారిని వృద్ధాశ్రమాలకు పరిమితం చేయవద్దు. చరమాంకంలో వారికి కావాల్సింది ఆస్తులు కాదు.. పిల్లల ఆప్యాయత, నాలుగు తీపి మాటలు మాత్రమే. తల్లిదండ్రులను భారంగా కాకుండా.. బాధ్యతగా, దైవంగా భావిద్దాం. వారి సేవలోనే నిజమైన ఆనందాన్ని వెతుక్కుందాం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

(మొదటి పేజీ తరువాయి)

మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు–జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కళలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత

రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు.

మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు – మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# పాలమూరుపై ఉత్తమ్ ప్రజెంటేషన్

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ట్టటెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

# చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.


# శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ

**శ్రీశైలం,జనవరి1 (వార్త వేదిక సూర్య):** శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

# గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన..!

(మొదటి పేజీ తరువాయి)

కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్‌ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది.




పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి.

మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్ (హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్‌ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు.

షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

# నదీ జలాలపై అవగాహన లేని సీఎం మాకు ఉపన్యాసాలు ఇస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

అని తెలిపారు.

గతంలో 2016 మార్చి 31న కేసీఆర్ శాసనసభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు ఇదే కాంగ్రెస్ పార్టీ దాన్ని బాయ్‌కాట్ చేసి, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని విమర్శించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. "అప్పుడు తప్పు అన్న కాంగ్రెస్ పార్టీకి, ఈరోజు అదే పద్ధతి సరైనదిగా ఎలా మారింది?" అని ప్రశ్నించారు. ఈ అంశంపై స్పీకర్ గారికి లేఖ కూడా ఇచ్చామని, వారు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూస్తామని తెలిపారు.

నదీ జలాలపై, సాగునీటి అంశాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి మాకు శాసనసభలో ఉపన్యాసాలు ఇవ్వబోతున్నారంటూ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు భాక్రా నంగల్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ఉన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారని, అసలు ఆ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్‌లో ఉందన్న విషయం కూడా తెలియని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్ట్ ఏ నదీ బేసిన్‌లో ఉందో కూడా తెలియని ముఖ్యమంత్రి తో గోదావరి–కృష్ణా జలాలపై ఈరోజు చర్చ చేయాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సాగునీటి రంగంలో చోటుచేసుకున్న వైఫల్యాలను కేటీఆర్ వివరించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ సొరంగం కూలి ఎనిమిది మంది కార్మికులు మరణించిన ఘటనలో ఇప్పటివరకు వారి మృతదేహాలను కూడా వెలికి తీయలేని అసమర్థ ప్రభుత్వం ఇది అని మండిపడ్డారు. సుంకిశాల ప్రాజెక్ట్ పూర్తిగా కూలిపోయినా, ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేని దుస్థితి ఉందన్నారు. ఆ ఘటనకు బాధ్యులైన ఇంజనీరింగ్ సంస్థను బ్లాక్‌లిస్ట్ చేయాలని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ సిఫార్సు చేసినప్పటికీ, ఆ సంస్థపై చర్యలు తీసుకోలేని స్థాయిలో ప్రభుత్వం చేతకానితనాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు.

## అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య):** నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఆర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా అన్నారు. మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.

వట్టెం పంప్ హౌస్ మునిగిపోతుంటే చేతులు కట్టుకుని చూస్తూ నిలిచిపోయిన ప్రభుత్వం ఇది అని కేటీఆర్ ఆరోపించారు. "మేము మీ దగ్గర ఏం నేర్చుకోవాలి? చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా? మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా? సుంకిశాల ఎలా కూల్చామో వివరిస్తారా? వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో చూపిస్తారా? లేక కృష్ణా నదిలో తెలంగాణకు ఉన్న హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో పవర్ పాయింట్‌లో చూపిస్తారా?" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా పూర్తిగా పక్కన పెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి తరచూ "పండబెట్టి తొక్కుతాం" అంటారని, నిజంగానే ఆ పథకాన్ని పండుకోబెట్టి, తెలంగాణ రైతాంగాన్ని ముఖ్యంగా పాలమూరు రైతాంగాన్ని తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా సాగునీరు అందించిందా? ఒక్క చెరువును బాగు చేసిందా? ఒక్క కాలువను మరమ్మత్తు చేసిందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. "ఏం చేశారని మీరు ప్రజల ముందు చెప్పుకుంటారు?" అని నిలదీశారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి విస్తరణ ద్వారా తెలంగాణ వ్యవసాయాన్ని చారిత్రాత్మకంగా ముందుకు తీసుకెళ్లామని, ఆ నిజాలను శాసనసభలో వివరించేందుకు బీఆర్ఎస్ పూర్తిగా సిద్ధంగా ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రభుత్వం అయితే, ప్రధాన ప్రతిపక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురావడం వల్ల జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు గీసినట్లవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాజీమంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాను గౌరవించాల్సింది పోయి వారిని అణచివేసేలా కొత్త నిబంధనలు తేవడం దుర్మార్గం.

డెస్క్ జర్నలిస్టులకు వేరు రిపోర్టర్లకు వేరు అంటూ రెండు కార్డుల విధానం తీసుకురావడం జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టడమే. వార్తను ప్రజల వరకు చేర్చడంలో డెస్క్ జర్నలిస్టుల పాత్ర కూడా కీలకం. అలాంటి వారికి అక్రిడిటేషన్ ఇవ్వకుండా కేవలం గుర్తింపు కార్డు ఇచ్చి చేతులు దులుపుకోవాలనుకోవడం వారిని కించపరచడమే.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇచ్చి గౌరవించుకున్నాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంఖ్యను 13 వేలకు కుదించాలని చూడటం అంటే.. దాదాపు 10 వేల మంది జర్నలిస్టులకు అన్యాయం చేయడమే. జర్నలిస్టుల సంఖ్యను తగ్గించి ప్రభుత్వం ఏం సాధించాలనుకుంటోంది.

కొత్త జీవో వల్ల జర్నలిస్టులు హెల్త్ కార్డులు, బస్ పాస్ సౌకర్యాలను కోల్పోయే ప్రమాదం ఉంది. జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల, వారి ప్రయాణ సౌకర్యాల పట్ల ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం శోచనీయం. గతంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా కల్పించి, ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించేది. కానీ ఇప్పుడు ఆ ప్రీమియం చెల్లించడంలో కూడా ప్రభుత్వం అలసత్వం వహిస్తూ అన్యాయం చేస్తుంది. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది. అందుకే కేసీఆర్ జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా జర్నలిస్టులకు ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబాలకు అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.

జర్నలిస్టులకు అన్యాయం చేసే ఈ జీవోపై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కచ్చితంగా ప్రశ్నిస్తానని హరీష్ రావు యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, జీవో 252 సవరణ కోసం టీయూడబ్ల్యూజే చేస్తున్న పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని, ప్రభుత్వానికి తగు సూచనలు చేసి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

హరీష్ రావుని కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి.యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విద్యావిధానంలో భాగస్వామ్యం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యావిధానంలో టి–సాట్ భాగస్వామ్యం' పేరుతో టి–సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి–సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు.


విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్‌తో దేశంలోనే టి–సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్‌ను ఆలోచించి టి–సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్వల్ స్టూడెంట్ కాంపిటషన్స్–2025' పేరుతో టి–సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహరణ అని గుర్తుచేశారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి–సాట్‌ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి–సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి–సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి–సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

# భారత్ సార్వభౌమాధికారాన్ని తక్కువ చేసే యత్నం

- చైనా తీరుపై మండిపడ్డ ఎంపి అసదుద్దీన్

**హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య):** భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్య వర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి



మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఆ వ్యాఖ్యలను ఖండించాలని, మూడవ దేశం జోక్యం చేసుకోలేదన్న విషయాన్ని చెప్పాలని ఓవైసీ కోరారు.

# ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

(మొదటి పేజీ తరువాయి)

డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి.

అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్‌శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త వ్యాపారులకు తొలినెలలోనే మంచి ఆదాయం రావడంతో ఆనందం వ్యక్తమవుతోంది.

# విద్యను బోధించి విజ్ఞానాన్ని పెంపొందించిన గురువర్యులు కీ.శే. సురోజు సదానందం టీచర్ 9వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

## సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన ఆనాటి నేతలే నేటి తరానికి ఆదర్శం : సుద్దాల ఉప సర్పంచ్ కాసం నాగేష్

**గుండాల,జనవరి 01(వార్తా వేదిక సూర్య):** గురువర్యులు సదానందం టీచర్ 9వ వర్ధంతి సందర్భంగా సుద్దాల ఉప సర్పంచ్ కాసం నాగేష్ మాట్లాడుతూ గుండాల మండల సుద్దాల గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాల విద్యాభివృద్ధికి కృషి చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కీర్తిశేషులు సూరోజు సదానందం సార్ వర్ధంతి సందర్భంగా సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఘన నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ సదానందం సారు గుండాల మండలం సుద్దాల గ్రామం విద్య అభివృద్ధికి విద్యార్థుల అభివృద్ధికి చాలా కృషి చేశారని ఆ రోజులలో పేదరికం ఎదిరించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించారు.

పేద విద్యార్థుల విద్య చాలా కృషి చేశారు విద్యాభ్యాసానికి పేదరికం అడ్డు కాదని పేద విద్యార్థులకు చదువు భారం కాదని ఆ రోజులలో నిరూపించి పేద విద్యార్థులకు ఉచిత విద్య అనే నిదానదంతో పేద ప్రజలకు చదువును చాలా దగ్గర చేశారు అని పేర్కొన్నారు అదేవిధంగా సదానందం టీచర్ నడవడిక తెల్లని లాల్చీ పంచతో మంచి నడవడికతో మంచి అభినయంతో విద్యాబోధనలు అందించేవారు అని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో సదానందం కుమారులు సూరోజు హనుమంతు హరిప్రసాద్ కోడళ్ళు జమున భవాని మనుమండ్లు మనుమరాలు గ్రామ ప్రముఖులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ గౌడ్,మాజీ కమాండర్ దళం బత్తిని రవి గౌడ్,సుద్దాల బి ఆర్ ఎస్ గ్రామాషాక అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్,మాజీ మార్కెటింగ్ మిరాల కుమారా స్వామి,మాజీ బి ఆర్ ఎస్ గ్రామాషాక అధ్యక్షుడు తోటకురి బిక్షం,గూడ తనేశ్,మల్లయ్య, రాజు,దశరథ, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




## మోత్కూరులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**మోత్కూరు, జనవరి 01 (వార్త వేదిక సూర్య):** నూతన సంవత్సర 2026 వేడుకల సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో బుధవారం అర్ధరాత్రి నుంచే యువత కేక్ కట్ చేసి.. నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గురువారం తెల్లవారుజామునుంచే ఇంటిల్ల ఆడపడుచులు తమ ఇంటి ముందు ముగ్గులు వేస్తూ 2025 గుడ్ బై చెబుతూ 2026కు వివిధ రకాల రంగుల ముగ్గులను వేసి స్వాగతించారు.

## చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చేనేత నాయకులు

**మోత్కూరు, జనవరి 01 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేనేత కార్మికులకు చేనేత రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు చేనేత రాష్ట్ర కార్యాలయంలో చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ రుణమాఫీ సకాలంలో విడుదల కాకపోవడం వల్ల చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నా రని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు కావల్సిన 15 కోట్ల రూపాయలు విడుదల చేసిందని..ఆ డబ్బులు వారంలో రుణమాఫీ కానున్నదని చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్ తమకు తెలియజేసినట్లు వారు తెలిపారు. అనంతరం శైలజ రామయ్యర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.







# కన్నుల పండుగగా పుష్పయాగం..

### -లక్ష పుష్పార్చన శివాలయానికి విరాళాల వెల్లువ..

### 40లక్షల విరాళాలు ప్రకటించిన దాతలు...

**కోరుట్ల, జనవరి 01(వార్తా వేదిక సూర్య):** మండల దీక్ష మహోత్సవాలలో భాగంగా స్థానిక అయ్యప్ప దేవాలయంలో గురువారం రోజున పుష్పయాగం- లక్ష పుష్పార్చన కన్నుల పండవగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు రాముశర్మ వైదిక నిర్వహణలో ఉదయం స్వామి మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేకాలు చేసి పుష్పయాగం నిర్వహించారు.. అనంతరం విచ్చేసిన భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. అన్నదాతలుగా ముక్కెర చంద్రశేఖర్ లత, దండికె వెంకటేశ్-భావన దంపతులు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ లింగ సహిత శ్రీశివాలయ నిర్మాణానికి కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్రావు-సరోజన 5 లక్షలు, అంబటి శ్రీనివాస్ గురుస్వామి-లత 5 లక్షలు, జంబర్తి రమేష్-వర్ష 5 లక్షలు, కొత్త సురేష్-స్వరూప, 5 లక్షలు, చలిగంటి వినోద్-పావని,5 లక్షలు, పిన్నంశెట్టి శ్రీనివాస్-జ్యోతిర్మయి 5 లక్షలు, మంచాల రాజలింగం గురుస్వామి-పద్మ 5 లక్షలు, ఎలుగూరి సంతోష్- మాధవి, 5 లక్షలు విరాళాలలను ప్రకటించారు.

12 శివాలయాలతో పాటూ అన్నపూర్ణ సమేత శివాలయం ప్రధాన దేవాలయముగా నిర్మించదలచామని ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణగురుస్వామి తెలిపారు. ఇట్టి శివాలయ నిర్మాణానికి భక్తులు ధన, వస్తు రూపేణ సహకరించి, శివాలయ నిర్మాణంలో భాగస్వాములై పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ, శ్రీరాముల శ్రీనివాస్, గడ్డం మధు, గ్యాద సాయికృష్ణ, నేతి శ్రీకాంత్, గెల్లె గంగాధర్, క్రాంతి, వాన్కార్ రాజు , ముంజ నగేష్, కత్తిరాజ్ శంకర్,భక్తులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేయాలి

### బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్

**తొర్రూరు, జనవరి 01(వార్తా వేదిక సూర్య):** బ్రాహ్మణుల సంక్షేమా నికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సంఘ సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బ్రాహ్మణ ప్రజాప్రతినిధులను సత్కరించారు.

అనంతరం సుధాకర్ మాట్లాడుతూ...

బ్రాహ్మణులు రాజకీయంగా ముందంజలో ఉండటం గర్వకారణమన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన ప్రతినిధులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. బ్రాహ్మణులు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం అవసరమన్నారు. విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ పథకం ద్వారా బ్రాహ్మణ విద్యార్థులు గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు బోధన రుసుము (ట్యూషన్ ఫీజు) పొందుతున్నారని తెలిపారు.

పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆరోగ్య కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. దేవాదాయ, ధర్మాదాయ భూములను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు ఓలేటి వెంకటాచార్యులు, ఓలేటి లక్ష్మణ చార్యులు వెన్నప్ప కృష్ణమోహన్ గోవర్ధన్ రాము పోలపల్లి రమణ నరసింహ మూర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలో కొండగట్టు పోస్టర్ ఆవిష్కరణ

**కోరుట్ల, జనవరి 01(వార్తా వేదిక సూర్య):** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కొండగట్టు ఆలయ అభివృద్ధి నిర్మాణ పనుల శంకుస్థాపన కోసం ఈ నెల 03వ తేదీన శనివారం రోజున కొండగట్టు ఆలయానికి విచ్చేస్తున్నరు, ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలో కొండగట్టు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోరుట్ల నియోజకవర్గ పివోసి ఒడ్నాల రామారావు, ఈశ్వర్ నగర్ ఉప సర్పంచ్ బసవేని రమేష్, గుమ్లాపూర్ వార్డు సభ్యులు అడ్లగట్ట సురేష్, జనసైనికులు సాయికృష్ణ, విజయ్,సంజీవ్, శ్రీనివాస్ గాజేంగి, ప్రశాంత్, మహేష్, భాస్కర్, శశి, రాజు, రిశ్వంత్ లు పాల్గొన్నారు.







## ఘనంగా ఎస్ కే చాంద్ పుట్టినరోజు వేడుకలు

**రామన్నపేట, జనవరి 01(వార్తా వేదిక సూర్య):** బీఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కె చాంద్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు వారి నివాసంలో శాలువతో సత్కరించి మరియు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ సయ్యద్ ఖదీర్, బాసాని రాజు,ముసాబ్ ఒమైర్, బోయపల్లి భరత్, చిత్రకంటి శివ శంకర్, గాదె నరేష్, బాసాని సతీష్, గొర్ల నర్సింగరావు, గాదె చందు, గొర్ల సాయి, దామెర బన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభంకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**భూధాన్ పోచంపల్లి, జనవరి 01(వార్తా వేదిక సూర్య):** నూతన సంవత్సరం పురస్కరించుకుని మండలానికి చెందిన నాయకులు గురువారం హైదరాబాద్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని



మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, జిల్లా నాయకులు తడక వెంకటేష్ , కళ్లెం రాఘవరెడ్డి మర్రి నర్సింహారెడ్డి, తడక రమేష్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి , సురపల్లి రమేష్,ఉప్పునూతల వెంకటేష్ గోరంటి శ్రీనివాస్ రెడ్డి,, పడమటి భూపాల్ రెడ్డి, కుమార్ సర్పంచులు కాసుల అంజయ్య, ఫకీరు నర్సిరెడ్డి, గోరుగంటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్

**వలిగొండ, జనవరి 01(వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన పల్లె ఎల్లమ్మ చాలారోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు, చాలా నిరుపేద కుటుంబం కావడంతో గురువారం



వారి కుటుంబ సభ్యులకి ఏజిఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాతాళ్ల గూడెం సర్పంచ్ జంగమ్మ లింగస్వామి, మాజీ ఎంపీటీసీ మోటే నరసింహ, వీరమల్ల బాలేశ్వర్, పాండు, రాములు, వీర మల్లయ్య, నరసింహ, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్


**మోత్కూరు, జనవరి 01(వార్తా వేదిక సూర్య):** నూతన సంవత్సర 2026 పురస్కరించుకొని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల



విమల, వెంకటేశ్వర్లు గౌడ్ గురువారం నాడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ , ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య లను వారి నివాసంలో పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

**మోత్కూరు, జనవరి 01 (వార్త వేదిక సూర్య):** మండలంలోని దాచారం గ్రామానికి చెందిన సూరారం పరుశరాములు ఇటీవల ఆకాల మృతి చెందడంతో గురువారం నాడు 2009బిబి2010 బ్యాచ్ పదవ తరగతి వరకు చదువుకున్న బాల్య స్నేహితులు 30 000( ముప్పై వెల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు.



# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామినీ దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



యాదాద్రి/వార్త వేధిక సూర్య:

నూతన సంవత్సర సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని ఉదయం అభిషేక దర్శనం చేసుకున్నారు.వారికి వేద పండితులు మంత్రికి ఆశీర్వచనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పాల్గొని మంత్రికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈసందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అబ్జర్వర్ బోనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మంత్రి కి 1994 రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియట్ ఆఫీస్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమం సంబంధించి ఆనాటి ఫోటోగ్రాపికను అందజేయడం జరిగింది.

మంత్రి పొన్నం ప్రభాకర్ హా ఫోటోను చూసి ఆశ్చర్యపోయి 32 సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు అనేక ఉద్యమాలు పోరాటాలు చేశామని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడిగేల ప్రదీప్, బెండ సాయి సిద్ధార్థ ,భరత్ గౌడ్, చిర్ర శ్రీశైలం, రమేష్ నాయక్, దాసరి మధు తదితరులు పాల్గొనడం జరిగింది.





# బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్

**చిట్యాల, జనవరి 01(వార్త వేదిక సూర్య):** చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో గురువారం అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. గ్రామానికి ఇచ్చిన హామీలు ఈరోజు తన జన్మదిన సందర్భంగా శుభ సందర్భంగా తాను ఇచ్చిన హామీలో మొదటి మూడు హామీలను నెరవేర్చిన, (1) అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన.(2) గవర్నమెంట్ హైస్కూల్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ పిల్లలకి ఉచిత రవాణా సౌకర్యం.(3) ఉచిత మంచినీటి సదుపాయంలను ప్రారంభించారు. సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ తనను గెలిపించినందుకు ఊరు ప్రజలందరికీ ఋణ పడి ఉంటానని తాను చెప్పిన హామీలను ఒక్కొకటి గా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఉప్పల సైదులు యాదవ్, గ్రామ వార్డ్ మెంబర్లు, గ్రామ మాజీ సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్, మాజీ సర్పంచ్ ఉప్పల అంజయ్య, మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

# సర్వేల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్గా నలపరాజు స్వామి నియామకం

**పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా అందరూ కలిసి పని చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ.**



నారాయణపురం, జనవరి 01(వార్త వేదిక సూర్య):

నారాయణపురం మండలం సర్వేల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ గారు హాజరై ఈ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి నలపరాజు స్వామి గారి ఓటమికి గల కారణాలను సమీక్షించి, ముఖ్యుల, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు.

సర్వేల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉన్న వీరమల్ల జంగయ్య స్వయంగా పదవి నుండి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో గ్రామంలో నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తానని పార్టీ సంస్థగత నిర్మాణానికి కలిసికట్టుగా పనిచేస్తానని వారు తెలిపారు. మునుగోడు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశానుసారం సర్వేల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కన్వీనర్ గా నలపరాజు స్వామిని నియమిస్తున్నట్టు మండల అధ్యక్షులు నర్రి నరసింహ నియామక పత్రం అందజేశారు. భవిష్యత్తులో గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్య కలాపాలన్ని కన్వీనర్ గారి ఆధ్వర్యంలోనే జరుగుతాయని పార్టీని సంస్థగత నిర్మాణం, పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా సమిష్టిగా పనిచేయాలని తెలిపారు.నూతనంగా కన్వీనర్ గా నియామకమైన నలపరాజు స్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ పార్టీ బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.





# క్యాలెండర్ మార్పు కంటే మన ఆలోచనా విధానంలో మార్పు రావడమే నిజమైన నూతన సంవత్సరం : ఏంఎన్ఎస్

వరంగల్, జనవరి 01(వార్త వేదిక సూర్య):

వరంగల్లో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత వినూత్నంగా, ఆదర్శవంతంగా జరిగాయి. ఆడంబరాలకు స్వస్తి పలికి, సామాజిక చైతన్యమే లక్ష్యంగా జరిగిన ఈ సదస్సులో దాదాపు 200 మంది స్థానికులు, మహిళలు మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.


ఈ సదస్సులో ఒక చారిత్రాత్మక మలుపు చోటుచేసుకుంది. మరణాంతరం కూడా వైద్య విద్యార్థుల పరిశోధనలకు మరియు సమాజానికి ఉపయోగపడాలనే గొప్ప సంకల్పంతో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, కోశాధికారి దానం శంకర్ లింగం, సభ్యులు ఇబ్రహీం మరియు నూర్జహాన్ లు తమ దేహాలను మరణాంతరం వరంగల్ లోని కాకతీయ మెడికల్ కాలేజీ (కె ఏం సి) కి దానం చేస్తున్నట్లు ప్రకటించి ప్రతిజ్ఞ చేశారు.

మూఢనమ్మకాలను పటాపంచలు చేస్తూ వారు తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం సదస్సులో పాల్గొన్న 200 మందిని కదిలించింది. సభికులందరూ నిలబడి కరతాళ ధ్వనులతో వారికి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం ఎన్ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణాలో న్యూ ఇయర్ పేరుతో ఒక్క రోజే వందల కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరగడం సామాజిక విధ్వంసానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మద్యం మాత్రమే కాకుండా, నేటి యువత వైట్నర్ ,పంక్చర్ సొల్యూషన్ వంటి ప్రాణాంతక రసాయన వ్యసనాలకు బానిసలవుతున్నారని, దీనిపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “క్యాలెండర్ మార్పు కంటే మన ఆలోచనా విధానంలో మార్పు రావడమే నిజమైన నూతన సంవత్సరం” అని వారు పిలుపునిచ్చారు.

అనంతరం సభలో పాల్గొన్న 200 మందితో “వ్యసన రహిత – వైజ్ఞానిక ప్రతిజ్ఞ” చేయించారు. ఏ విషయాన్నైనా శాస్త్రీయంగా ఆలోచిస్తామని, మూఢనమ్మకాలను నమ్మబోమని, వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని అందరూ ముక్తకంఠంతో చాటిచెప్పారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, మరియు సిపిఎం పార్టీ కార్యదర్శులు వంగరి రవి, రహీం ఖాన్, పత్రి సాంబయ్య, స్థానిక పెద్దలు మరియు యువతీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు. ..

**మోత్కూరు, జనవరి 01 (వార్త వేదిక సూర్య):**

నూతన 2026 సంవత్సరం పురస్కరించుకొని మండల బి.ఆర్.ఎస్ నాయకులు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ ను గురువారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కిషోర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య, పనకబండ సర్పంచ్ లోతుకుంట రేణుక బిబిఅనిల్ మండల బి.ఆర్.ఎస్ నాయకులు మెండు చంద్రశేఖర్ రెడ్డి బోటిక ధనంజయ్, బత్తిని మల్లేష్ ,పొన్నెబోయిన మత్స్యగిరి, ఓర్సు ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సేవాపతకానికి ఎస్సై రాములు నాయక్ ఎంపిక

**ఎల్ బి నగర్, జనవరి 01(వార్త వేదిక సూర్య)**



తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం సందర్భంగా ప్రకటించిన పురస్కారాలలో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టియు)లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కేతావత్ రాములు నాయక్ ఎంపికయ్యారు. పోలీస్ డిపార్ట్మెంట్ లో కొన్నేండ్లుగా చేస్తున్న విశేషకృషికి ప్రభుత్వం పోలీసు సేవాపథకంతో సత్కరించింది. సేవాపతకం రావడంపట్ల యూనిట్ బృందం హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు నాయక్ మాట్లాడుతూ నాకు అవార్డు రావడం మరిచిపోలేని అనుభూతిని మిగిల్చిందన్నారు. మా యూనిట్ సభ్యులందరికి గర్వకారణమన్నారు.

## ఘనంగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా జై గౌడ్ ఉద్యమ నాయకులు బత్తిని మహేష్ గౌడ్**

**ఆలేరు, జనవరి 01(వార్తా వేదిక సూర్య):**

బత్తిని మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చిన్నారులకు పుస్తక సామాగ్రి, ప్రత్యేకంగా రూపొందించిన చాక్లెట్లు పంపిణీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో వాసవి ఫంక్షన్ హాల్లో ఘనంగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు



జరిగా ఈ సందర్భంగా పలువురు నాయకులు గౌడ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని యాదగిరి గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పలు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన రాజు

**మోత్కూరు, జనవరి 01(వార్తా వేదిక సూర్య):**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీని టీపీసీసీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు గురువారం నాడు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియ జేసినట్లు రాజు ఒక ప్రకటనలో తెలిపారు.






## లక్ష్మీనరసింహస్వామి ప్రధమ చికిత్స కేంద్ర స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

**అర్ధ శతాబ్ద కాలంగా సుద్దాల గ్రామానికి ప్రధమ చికిత్స కేంద్ర సేవలందిస్తున్న సుదర్శనం యాదగిరి స్వామికి అభినందన వెల్లువ.**

**గుండాల, జనవరి 01(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రధమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసి నేటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ సుదర్శనం యాదగిరి స్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రముఖులు యువకులు మాట్లాడుతూ డాక్టర్ సుదర్శనం యాదగిరి స్వామి సేవలను కొనియాడారు వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ప్రభుత్వం సూచించిన మార్గదర్శాలకు మేరకు చికిత్సలం అందిస్తూ ఏ ఇతర ఆరోగ్య సమస్యలకు తనదైన శైలిలో చికిత్స ను అందజేస్తూ రోగులను రోగ నిర్ధారణ కోసం ప్రముఖ వ్యాధి నిపుణులకు సిఫారసు చేస్తూ ఎప్పటికప్పుడు పేద ప్రజల ఆరోగ్య ప్రదాతగా నిలుస్తున్నారని 50 సంవత్సరాలుగా ఎటువంటి రీమార్క్ లేకుండా తనదైన శైలిలో పేద ప్రజల కు సేవలందిస్తూ ఉన్న వారికి శుభాకాంక్షలు తెలియజేసి సాల్వతో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.



## ఓటరు డ్రాఫ్ట్ జాబితాను ప్రదర్శించిన మున్సిపల్ అధికారులు

**మోత్కూరు, జనవరి 01 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీలో ఉన్న 12 వార్డులను వార్డుల వారీగా తయారుచేసిన ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాను గురువారం నాడు స్థానిక పురపాలక సంఘం కార్యాలయ నోటీస్ బోర్డుపై మున్సిపల్ అధికారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్



కమిషనర్ కె సతీష్ కుమార్ మాట్లాడుతూ కార్యాలయ పని వేళల్లో ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే పట్టణ ప్రజలు తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, నర్సింహ్మాచారి, కాసగాని ఆంజనేయులు,బయ్యని మోహన్, ఎడ్ల శ్రీకాంత్, జంగ నాగరాజు , సంధ్య కూరెళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్


**సికింద్రాబాద్, జనవరి 01(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని ఆశ్విన్ గురుస్వామి ఆధ్వర్యంలోని గురువారం ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజేష్, అశ్విన్, అశోక్, శేఖర్, పాకసాయి, పి.యాదగిరి, బాలాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్,జనవరి 01(వార్త వేదిక సూర్య):** నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఎమ్మెల్యే మాజీ శాసనసభ ఉపసభాపతి పద్మారావు గౌడ్ ను నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు



తెలుపుతూ గడిచిన ఏడాదిలో నేర్చుకున్న గుణపాఠాలను దృష్టిలో పెట్టుకొని కొత్త ఆశలతో,కొత్త ఆశయాలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శాంతిని,ఐశ్వర్యాలను, ఆనందాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.




## అక్షరలో వెల్లివిరిసిన నూతన సంవత్సర సంబరం

**దంతాలపల్లి, జనవరి 01(వార్తా వేదిక సూర్య):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని అక్షర హైస్కూల్‌లో విద్యార్థులు నూతన సంవత్సరం వెడుకను వినూత్నంగా ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులంతా 'హ్యాపీ న్యూయియర్ 2026 - ఏహెచ్ఎస్' ఆకృతిలో కూర్చుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ సింగారపు యాకయ్య విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తేలిపారు. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తిరునగరి శ్రీధర్, ఉపాధ్యాయ, ఉపాధ్యని బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులతో రెండు పంపు మోటార్, రెండు పైపుల సెట్లు మంజూరు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 01(వార్త వేదిక సూర్య):** సంస్థాన్ నారాయణపురం గ్రామంలో మోటార్లు కాలిపోయి నీటి తీవ్రత ఉన్నందున తక్షణమే స్పందించి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారితో మాట్లాడి వారి నిధుల నుండి రెండు మోటార్స్ సెట్ల, పైపుల సెట్లు తెప్పించి ప్రజల మంచినీటిఅవసరాలను తీర్చడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, సాదిక్, చంద్రకాంత్, వీరస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప సన్నిధానానికి బోరు విరాళం..

**- దాత దొంతి నరసింహ ముదిరాజ్**

**మోటకొండూరు, జనవరి 01(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో అయ్యప్ప స్వాముల సన్నిధానం వద్ద వారికి నీటి సౌకర్యం కోసం చాడ గ్రామానికి చెందిన కి, శే. దొంతి ముత్యాలు కుమారుడు దొంతి నరసింహ సొంత నిధులతో బోరు వేయించారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు నీటి ఆసౌకర్యం కలగకుండా మా నాన్న జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో చాడ సర్పంచ్ ఆకుల శ్రీను, చాడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతి శ్రీనివాస్, ముత్తి రెడ్డి గూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోరుక ఎల్లేష్ ముదిరాజ్,వార్డు సభ్యులు ఈర్ల మైసయ్య,గుర్రాల పరమేష్, గుండేబోయిన ఐలయ్య,గుర్రాల గోపాల్,గుర్రాల మహేష్, అన్నెబోయిన నాగయ్య,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గోన్నారు.



## సుద్దాల నూతన సర్పంచ్,వార్డు నెంబర్‌కి హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ తరపున ఘన సన్మానం

**గుండాల, జనవరి 01(వార్త వేదిక సూర్య):** గురువారం సుద్దాల గ్రామంలో హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్,10వ వార్డు నెంబర్ మబ్బు యాదగిరి ని గురువారం శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ట్రాక్టర్ యూనియన్ టీం మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు.

గ్రామంలో నెలకొన్న మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. నూతన పాలకవర్గాలు ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యమగాని బాలు గౌడ్,గూడ తనేశ్ గౌడ్,ఎలా కృష్ణ,ట్రాక్టర్ యూనియన్ టీం తదితరులు పాల్గోని శుభాకాంక్షలు తెలిపారు.






తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్యగౌడ్



## షాలోమ్ వర్షిప్ సెంటర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**నల్లగొండ,జనవరి 01(వార్త వేదిక సూర్య):** నల్లగొండ పట్టణం లోని షాలోమ్ వర్షిప్ సెంటర్‌లో 2026 నూతన సంవత్సర వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో యూత్ క్వయర్ సభ్యులు నూతన సంవత్సరానికి సంబంధించిన ప్రత్యేక గీతాలను ఆలపించి భక్తులను ఆధ్యాత్మికంగా ఉర్రూతలూగించారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన బిషప్ డా. సుధీర్ కుమార్ జిల్లెళ్ళ నూతన సంవత్సర సందేశం అందించి, భక్తులకు ఆశీర్వాదం ప్రసాదించారు. ఆ తర్వాత కేక్ కట్ చేసి వేడుకలను మరింత ఆహ్లాదకరంగా చేశారు. షాలోమ్ వర్షిప్ సెంటర్ ద్వారా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, ప్రిస్కిల్లా, జాన్ సుదీప్, దేవిడ్ రాజు, ముత్తు, ప్రవీణ్, శేఖర్ రెడ్డి మరియు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## దాసరి గూడెం యూనివర్సల్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

**నల్లగొండ,జనవరి 01(వార్త వేదిక సూర్య):** కొత్త సంవత్సరంలో నూతన వరవడితో అందరి జీవితాలు చాలా సంతోషంగా గడుపుకోవాలని యూనివర్సల్ చర్చి పాస్టర్ ఎం



రవికుమార్ అన్నారు. నార్కెట్‌పల్లి మండలం దాసరి గూడెం యూనివర్సల్ చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో గ్రీటింగ్స్ తెలియజేసి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.అనంతరం సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీను కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బాబు సైదులు నాగేశ్వరరావు, మంగయ్య, లాజర్ బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కవనెంట్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

**నల్లగొండ,జనవరి 01(వార్త వేదిక సూర్య):** మిర్యాలగూడ రోడ్ లోని డైట్ వద్ద ఉన్న కవనెంట్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ పాస్టర్ జి సాల్మన్ ప్రత్యేక సందేశం అందించారు. అనం




తరం కేక్ కట్ చేసి నూతన సంవత్సరనికి స్వాగతం పలుకుతూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో గ్రేస్, సుగుణ, అనిల్, రాజశేఖర్, యోహాను, తేజ, లక్ష్మి, ప్రభు, పరిమళ, సంఘ పెద్దలు కాలనీవాసులు పాల్గొన్నారు

## సిబిసి చర్చిలో 2026 నూతన సంవత్సర వేడుకలు

**నల్లగొండ,జనవరి 01(వార్త వేదిక సూర్య):** సి బి సి చర్చి లో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా




నిర్వహించారు.ఎన్జీవో కోశాధికారి తెలంగాణ నీటిపారుదల శాఖ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడి జయరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ బైరపోగు ప్రదీప్, సామ్యూల్ ఫ్రాంక్లిన్ టోనీ, బాబురావు ఎలిజబెత్ అడ్వకేట్ వాణి పూర్ణిమ రెడ్డి, సంఘ సభ్యులు పాల్గొని దేవుని కి ప్రత్యేక ప్రార్థనలు




## ఘనంగా చేరుపల్లి కృష్ణా జన్మదిన వేడుకలు

**గట్టుప్పల, జనవరి 01(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు చేరుపల్లి కృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభిమానులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని కేకు కటింగ్ చేసి వారిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదిన వేడుకల్లో





బండారు చంద్రయ్య, సామల యదయ్య, చేరుపల్లి ఆంజనేయులు,పున్న కిషోర్, చిలుకురి ఆంజయ్య,తీరందాసు ఆనంద్, పున్న ఆనంద్, భవాండ్ల శ్రీనివాస్, నామని బుచ్చయ్య, జులూరి పురుషోత్తం,గంజి కృష్ణయ్య,మాధగని సతయ్య, దోర్నాల అమరెందర్ ,నారని జగన్, ఐశ్వరప్ప, దుబ్బాక మల్లేశం, గజావెల్లి లక్ష్మయ్య, అబ్బయ్య, రాంబాబు, రాజు, హనుమంతు, నగేష్, రాజశేఖర్, నరేష్, వెంకటేశం, జెల్లు, తదితరులు పాల్గొన్నారు

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన లింగోటం గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి

**నాంపల్లి, జనవరి 01(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంస్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బుషిపాక రామచంద్రమ్మ మరణించిన విషయం తెలుసుకున్న లింగోటం గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి గారు మృతురాలు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల కోసం 10000 రూపాయలు ఆర్థిక




సాయం అందజేశారు. వీరితో పాటు , మాజీఓఖుఅ బెక్కం రమేష్,మాజీ ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య, నూతన వార్డు సభ్యులు మారగోని గంగయ్య , మంగలి జంగయ్య, దుబ్బ సతీష్, దిలీప్ , నల్లపు వెంకటేశ్వర్లు, కీత హరిబాబు మరియు కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కోన్ రెడ్డి ఏడుకొండలు

**నాంపల్లి, జనవరి 01(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా నాంపల్లి మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు నాంపల్లి మండల మాజీ ఎంపీపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి గారిని,మరియు మండలంలోని





స్వాములవారి లింగోటం గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి గారిని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగదీశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దాపురం నాయకులు

**నాంపల్లి, జనవరి 01(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పెద్దాపురం నూతన సంవత్సరం సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి గారిని పలువురు ప్రజాప్రతినిధులు మరియు నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురువారం నాడు పెద్దాపురం మాజీ ఎంపీటీసీ సప్పిడి శ్రీనివాస్ రెడ్డి గారు, నాంపల్లి మండల సీనియర్ నాయకులు పోగుల వెంకట్ రెడ్డి గారు, మరియు పెద్దాపురం గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ గారు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్చం అందజేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.







# శ్రీ వెంకన్న గుట్టపై ఆధ్యాత్మిక వైభవం

**లక్ష పుష్పార్చనతో తరించిన భక్తులు - భక్తిశ్రద్ధలతో నూతన సంవత్సర వేడుకలు - గోవింద నామస్మరణతో మారుమోగిన మైలార్‌దేవ్‌పల్లి**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 01(వార్త వేదిక సూర్య):**
మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకన్న గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి.

లోక కల్యాణార్థం మరియు ప్రజలందరూ నూతన ఏడాదిలో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "లక్ష పుష్పార్చన" కార్యక్రమం భక్తుల కళ్లకు కనువిందు చేసింది. తెల్లవారుజామున 4 గంటలకే ఆలయ ద్వారాలను తెరిచిన అర్చకులు, స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకాలను నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర శుభఘడియల్లో ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ శాస్త్రోక్తంగా జరిపారు. స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, సహస్ర నామ పఠనాల మధ్య లక్ష పుష్పార్చన సేవను ప్రారంభించారు. గులాబీలు, చామంతి, మల్లెలు మరియు వివిధ రకాల అరుదైన పుష్పాలతో స్వామివారిని అర్చిస్తున్న దృశ్యం భక్తులను పరవశింపజేసింది.

ఏడాది తొలిరోజు స్వామివారిని దర్శించుకుంటే అంతా శుభం జరుగుతుందనే నమ్మకంతో తెల్లవారుజాము నుండే భక్తులు భారీ సంఖ్యలో క్యూ లైన్లలో వేచి ఉన్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం "గోవింద నామ" స్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మరియు కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా నూతన సంవత్సర ప్రారంభంలో స్వామివారికి లక్ష పుష్పార్చన నిర్వహించడం తమకు ఒక ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. భక్తులందరూ తమ ఇళ్లలో సుఖసంతోషాలతో ఉండాలని, ఈ ఏడాది రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మరియు కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా నూతన సంవత్సర ప్రారంభంలో స్వామివారికి లక్ష పుష్పార్చన నిర్వహించడం తమకు ఒక ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. భక్తులందరూ తమ ఇళ్లలో సుఖసంతోషాలతో ఉండాలని, ఈ ఏడాది రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు.

## నల్గొండ జిల్లా సిసిఎస్ విభాగంలో పనిచేస్తున్న గౌరీదేవి విష్ణువర్ధనగిరి ముఖ్యమంత్రి శౌర్య సేవా పథకం 2026 కు ఎంపిక

**నల్లగొండ,జనవరి 01(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా పోలీస్ శాఖల (సి సి ఎస్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న గౌరీదేవి. విష్ణువర్ధనగిరి (హెడ్ కానిస్టేబుల్ - 2003 బ్యాచ్) కి ముఖ్యమంత్రి శౌర్య సేవా పథకం - 2026 గాను పురస్కారం వరించటం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచింది. తన విధి నిర్వహణలో భాగంగా,పార్ధి గ్యాంగ్ వంటి క్రూరమైన నేరగాళ్లను గుర్తించి పట్టుకోవడంలో,అలాగే వివిధ రకాల అంతర్రాష్ట్ర నేరస్థుల అరెస్టులో కీలక పాత్ర పోషిస్తూ,నేరాల ఛేదన (క్రైమ్ డిటెక్షన్) లో ప్రతిభను కనబరిచినందుకు పోలీస్ శాఖ అయన సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసింది. నేరస్థుల ఆచూకీ సేకరణ, సాంకేతిక విశ్లేషణ, గూఢచార సమాచార వినియోగం వంటి అంశాల్లో ఆయన చూపిన నైపుణ్యం వల్ల అనేక కీలక కేసులు ఛేదించబడి, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు గణనీయమైన సేవలందించారు. 2026 జనవరి 26 (గణతంత్ర దినోత్సవం) సందర్భంగా గౌరీదేవి. విష్ణువర్ధనగిరి

ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా " ముఖ్యమంత్రి శౌర్య సేవా పథకం " అవార్డును స్వీకరించనున్నారు.




ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ఆయనను అభినందిస్తూ,ఇలాంటి అవార్డులు ఇతర సిబ్బందికి కూడా ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.



## బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్‌గా బోట్ట శివ

**నల్లగొండ, జనవరి 01(వార్త వేదిక సూర్య):** ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రకుల పేదల గొంతుకగా నిరంతరం బహుజనుల రాజ్యాధికార కోసం పనిచేస్తున్న బొట్ట శివను బిఎస్పి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినట్టు నల్లగొండ జిల్లా పార్టీ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్ నియామక పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా బోట్ట శివ మాట్లాడుతూ.. 70 ఏళ్ల స్వతంత్రంలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఒక్కసారి కూడా ఎమ్మెల్యే కాలేదని,మునుగోడు ప్రాంతంలో మునుగోడు బహుజనులను ఎమ్మెల్యేగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షురాలు మాయావతికి, రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్ కి, రాష్ట్ర నాయకులు బోడ్డు కిరణ్ కి, కత్తుల కాన్సిరాం కి జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్ కి,సీనియర్ నాయకులు అన్యపాక యాదగిరి కి, జిల్లా నాయకులకు, నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ,జనవరి 01(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో.. 2026 ఆంగ్ల నూతన సంవత్సర పురస్కరించుకొని.. ముఖ్య నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్ ని కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు నల్గొండ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ మంచి ఆయురారోగ్య ఐశ్వర్యలతో సంతోషంగా ఉండాలని.. వచ్చే మునిసిపల్ స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నీ ప్రజలు ఆదరీస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, తిప్పర్తి, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, రావుల శ్రీనివాసరెడ్డి, మెరుగు గోపి, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, జాఫర్ జమాల్ ఖాద్రి, కరణ్ జయరాజ్, ఊట్కూరు సందీప్ రెడ్డి, గుండబోయిన జంగయ్య, రేగట్టే మహేందర్ రెడ్డి,వీరమల్ల భాస్కర్, కంకణాల వెంకటరెడ్డి, సిరాజ్, కాశీం, రాపోలు వెంకటేశ్వర్లు, తంగేళ్లపల్లి రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా : ఎమ్మెల్సీ సత్యం

**గట్టుప్పల, జనవరి 01(వార్త వేదిక సూర్య):**
ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా సీపీఐ పార్టీ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. సీపీఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. మండలంలో పార్టీ సభ్యత్వాలను ప్రారంభించాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సీపీఐ పార్టీ వార్డు



సభ్యులను సన్మానించారు. అనంతరం వెల్మకన్నే మాజీ ఎంపీటీసీ సభ్యుడు కంపె దుర్గయ్యను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు పలువురు వివిధ పార్టీల నుంచి చేరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, గ్రామ కార్యదర్శి కారింగు శీను, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రామచంద్రం, ముత్తయ్య సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**నాంపల్లి, జనవరి 01(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం స్థానిక గాంధీజీ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆయన పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఈ కొత్త ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీ విద్యా సంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



**విలేకరులు కావలెను:**
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
**యాదాద్రి భువనగిరి:** యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.
**నల్లగొండ :** చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిలకు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 01(వార్త వేదిక సూర్య):** 2026 ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా మహేశ్వరం శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర బిఆర్ఎస్ యువ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) నాయకులు వారికి పుష్పగుచ్చాలు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నేతల సమక్షంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మరియు కార్తీక్ రెడ్డిలు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు నిండాలని వారు ఆకాంక్షించారు. ఘనంగా యువ నాయకుడు ఉసేన్ అదే విధంగా మణికొండ పార్టీ యువ నాయకుడు ఉసేన్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. తన సహచర మిత్రులతో కలిసి వచ్చిన ఉసేన్‌ను సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిలు ఆశీర్వదించి, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ల నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేటీఆర్ సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎడ్లకాడి సూర్యం


**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 01(వార్త వేదిక సూర్య):** నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్లకాడి సూర్యం రాష్ట్ర బీఆర్ఎస్ అగ్రనాయకత్వాన్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎడ్లకాడి సూర్యం మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ పార్టీ తరఫున ఎక్కువ సంఖ్యలో టికెట్లు కేటాయించాలని కేటీఆర్‌ను కోరారు. బీసీలు పార్టీకి వెన్నెముకలాంటి వారని, వారిని రాజకీయంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా ఎడ్లకాడి సూర్యం మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ పార్టీ తరఫున ఎక్కువ




సంఖ్యలో టికెట్లు కేటాయించాలని కేటీఆర్‌ను కోరారు. బీసీలు పార్టీకి వెన్నెముకలాంటివారని, వారిని రాజకీయంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
### ప్రజల సేవలో ఎల్లప్పుడూ జిల్లా పోలీస్ శాఖ



**నల్లగొండ, జనవరి 01(వార్త వేదిక సూర్య):** జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ సంవత్సరం జిల్లా ప్రజలు శాంతి, భద్రత, ఆరోగ్యం, సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా పోలీస్ శాఖ తరుపున ఆకాంక్షిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. గత సంవత్సరం జిల్లా ప్రజల సహకారంతో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించగలిగామని, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు, పిల్లల భద్రత, సైబర్ నేరాల నివారణ, మత్తు పదార్థాల నియంత్రణ వంటి అంశాల్లో ప్రజల సహకారం ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు. 2026 సంవత్సరంలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. నేరాల నివారణకు ముందస్తు చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృత బందోబస్తు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై కఠిన చర్యలు, మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక దాడులు, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
చట్టాన్ని గౌరవించి పోలీస్ శాఖకు సహకరించాలని, మత్తు పదార్థాలు మరియు అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, పోలీసుల సమన్వయంతోనే శాంతియుత, సురక్షిత సమాజాన్ని నిర్మించగలమని విశ్వాసం వ్యక్తం చేస్తూ, జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.




## సాయికృష్ణవేణి స్కూల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### - సాయి కృష్ణవేణి స్కూల్ ఛైర్మన్ జయవర్ధన్ రెడ్డి

**నాంపల్లి, జనవరి 01(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండల స్థానిక సాయికృష్ణవేణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయవర్ధన్ రెడ్డి,మరియు ప్రిన్సిపాల్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందంతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.
ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లా డుతూ, ఈ కొత్త సంవత్సరం విద్యార్థులందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలు, ఉపాధ్యాయులు పద్మ, నాగేంద్ర, సోనీ, శివాని, ధనలక్ష్మి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని ఆవిష్కరించి గవర్నర్

**హైదరాబాద్:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రూపొందించిన 2026 సంవత్సరం మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం హైదరాబాద్‌లోని లోక్ భవన్(రాజ్ భవన్)లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఫెడరేషన్ సంఘం గురించి, మీడియా డైరీ గురించి గవర్నర్ కు వివరించారు. మీడియా డైరీని పరిశీలించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, సమగ్ర సమాచారంతో రూపొందించిన ఈ మీడియా ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. మీడియా డైరీ రూపొందించి ఫెడరేషన్ ప్రతినిధులను గవర్నర్ అభినందించారు.
అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులి పలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు, జె.ఉదయభాస్కర్ రెడ్డి, గోపాల్ తదితరులు గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షు తెలిపారు.



అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక లు టీ డబ్ల్యూ జేఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రికి, స్పెషల్ కమిషనర్ లకు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీరాముని ఆదర్శంగానే ఆపరేషన్ సిందూర్

### - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**అయోధ్య:** రామమందిర ఉద్యమాన్ని భవిష్యత్ తరాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్యానికి పునాది వేసిన 'మహోన్నత గాథ'గా అభివర్ణిస్తూ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సాయుధ దళాలు శ్రీరాముని ఆదర్శాలకు అనుగుణంగా పనిచేశాయని తెలిపారు. అయోధ్యలోని రామమందిర సముదాయంలోని అన్నపూర్ణ ఆలయంలో జెండా ఆవిష్కరించిన అనంతరం బుధవారం జరిగిన ఒక సభలో సింగ్ ప్రసంగించారు.
రామమందిర ప్రాణప్రతిష్ఠ రెండో వార్షికోత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఆయన 'ముఖ్య యజమాని'గా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. విదేశీ ఆక్రమణ దారులు సనాతన ధర్మాన్ని తుడిచిపెట్టడానికి పదేపదే ప్రయత్నించినప్పటికీ, ఇప్పుడు రామమందిరంపై కాషాయ జెండా స్వేచ్ఛగా రెపరెపలాడుతోందని, ఇది నాగరికత నిరంతర కొనసాగింపునకు సందేశంగా నిలుస్తోందని రక్షణ మంత్రి చెప్పారు.





"శ్రీరాముడు వినయశీలి. శ్రీరాముడు సద్గుణ సంప న్నుడు. శ్రీరాముడు కరుణామయుడు. కానీ అవసరమైనప్పుడ ఆయన అదే తీవ్రతతో దుష్టులను సంహరించే పాత్రను పోషి స్తాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో, మేము శ్రీరాముని అదే స్ఫూర్తితో పనిచేశాము," అని ఆయన స్పష్టం చేశారు.
"అధర్మాన్ని అంతం చేయాలనే శ్రీరాముని లక్ష్యం వలె, సంయమనంతో, కేంద్రీకృతమైన, ఉద్దేశపూర్వక చర్యల ద్వారా ఉగ్రవాదులకు, వారి పోషకులకు గుణపాఠం నేర్పడమే మా లక్ష్యం," అని సింగ్ పేర్కొన్నారు.
ఆధునిక భారతదేశం సంఘర్షణ సమయంలో కూడా "మర్యాద"కు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. శ్రీరాముడు కేవలం ఒక పాత్రో లేదా గ్రంథంలోని ఒక అధ్యాయమో కాదని, నైతిక సందిగ్ధత, సంయమనం, కర్తవ్యం వంటి సమయాల్లో సమాజానికి మార్గనిర్దేశం చేసే ఒక సజీవ నైతిక శక్తి అని ఆయన తెలిపారు. భౌగోళికంగా, కాలపరిమితి పరంగా రామజన్మభూమి ఉద్యమాన్ని "ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యమాలలో ఒకటి"గా ఆయన అభివర్ణించారు. కాలం అందరికీ న్యాయం చేస్తుందని చరిత్ర నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.
"రాముడికి, ధర్మానికి అండగా నిలిచిన వారు దేశానికి సేవ చేస్తూనే ఉన్నారు. అయితే విశ్వాస మార్గానికి అడ్డంకులు సృష్టించిన వారు వెనుకబడిపోయారు," అని సింగ్ హెచ్చరించారు. రామలల్లా ప్రాణప్రతిష్ఠ రెండో వార్షికోత్సవాన్ని లోతైన ఆధ్యాత్మిక సంతృప్తినిచ్చే క్షణంగా సింగ్ అభివర్ణించారు. శ్రీరాముడు తన దివ్య మందిరంలో కొలువై ఉండటాన్ని చూడటం జీవిత సాఫల్యంలా అనిపించిందని ఆయన చెప్పారు.
శతాబ్దాల నిరీక్షణ తర్వాత, రెండు సంవత్సరాల క్రితం శ్రీరాముడు తన శాశ్వత నివాసంలో ప్రతిష్ఠించబడ్డాడని, ఇప్పుడు తన దివ్య ఉనికితో అయోధ్యను మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని ప్రకాశింపజేస్తున్నాడని ఆయన తెలిపారు. ప్రస్తుత తరాన్ని అదృష్టవంతులుగా అభివర్ణిస్తూ, శతాబ్దాల నాటి పోరాటం ఫలవంతం కావడాన్ని చూడటం ఒక అరుదైన అదృష్టమని రక్షణ మంత్రి పేర్కొన్నారు.
"మనందరికీ, శ్రీరాముడు అయోధ్యలో కొలువుదీరడాన్ని మన కళ్లారా చూడటమే అత్యంత సంతృప్తినిచ్చే విషయం" అని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా, అయోధ్యలో జరిగిన రక్తపాతానికి గత ప్రభుత్వమే కారణమని, గతంలో శ్రీరాముడిని స్మరించుకున్నందుకు 'రామ భక్తులు' లాఠీ దెబ్బలు తిన్నారని, జైలు పాలయ్యారని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సభికులకు గుర్తు చేశారు.
అయోధ్యలో జరిగిన వేడుకలకు హాజరైన యోగి, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఆలయ ఉద్యమ సమయంలో అయోధ్య అనేక ఒడిదుడుకులను చూసిందని తెలిపారు. "అయోధ్య" అనే పేరు యుద్ధం అంటని భూమిని సూచిస్తుందని, దాని శౌర్యం, వైభవం, బలం ఎల్లప్పుడూ శత్రువులను దూరంగా ఉంచాయని ఆయన పేర్కొన్నారు. అయితే, స్వార్థపూరిత ఉద్దేశాలు, మత తీవ్రవాదం, బుజ్జగింపు రాజకీయాల కారణంగా కొన్ని శక్తులు ఈ నగరాన్ని అశాంతి, సంఘర్షణల కేంద్రంగా మార్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
"గతంలో ఈ నగరం ఎదుర్కొన్న పోరాటాన్ని, నిర్లక్ష్యాన్ని మనమందరం చూశాం. 2005లో సమాజ్‌వాదీ పార్టీ పాలనలో అయోధ్య ఒక కిరాతక ఉగ్రదాడిని కూడా చూసింది. ఆ ముఠా నగరాన్ని ఛిన్నాభిన్నం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేసింది. కానీ ధైర్యవంతులైన పీఏసీ సిబ్బంది వారిని కాల్చిచంపారు. అయోధ్య నగరాన్ని ఉల్లంఘించడానికి ఎవరూ సాహసించలేరని, దానికి హనుమంతుడి రక్షణ ఉందని వారు గ్రహించలేదు," అని ఆయన ధ్వజమెత్తారు.
గత ప్రభుత్వాల బలహీనతలను విమర్శిస్తూ, అయోధ్య అభివృద్ధి చెందుతూనే ఉంటుందని సందేశం పంపుతూనే ఉందని యోగి స్పష్టం చేశారు. పూజా కార్యక్రమాల తర్వాత మధ్యాహ్నం అంగద్ టిలాలో సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ నగరం అటువంటి వ్యక్తులకు పంపుతున్న తాజా సందేశం స్పష్టంగా ఉంది ? ప్రపంచంలో ఏ సనాతని కూడా ఈ నగరాన్ని సందర్శించినప్పుడు భావోద్వేగాలకు లోనుకాకుండా తిరిగి వెళ్ళలేదు," అని ఆయన తెలిపారు.
"గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయవంతమైన నాయకత్వంలో, ఎప్పటికీ మరచిపోలేని మూడు ముఖ్యమైన సంఘటనలను చూసిన అయోధ్య ఇదే," అని ఆయన పేర్కొన్నారు. శతాబ్దాల అవమానానికి ముగింపు పలుకుతూ, 2020 ఆగస్టు 5న ప్రధాని మోదీ రామమందిరానికి 'భూమి పూజ' చేసినప్పటి నుండి జరిగిన మైలురాళ్లను ఆయన గుర్తు చేసుకున్నారు.
ఆ తర్వాత 2024 జనవరి 22న ప్రధాని నాయకత్వంలో రామ్ లల్లా 'ప్రాణ ప్రతిష్ఠ' జరిగింది. మూడవ ముఖ్యమైన ఘట్టం ఈ ఏడాది నవంబర్ 25న, ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా ఆలయ ప్రధాన శిఖరంపై కాషాయ జెండాను ఎగురవేయడం. సనాతన ధర్మం అన్నింటికంటే ఉన్నతమైనదని మరియు దేశ ఆధ్యాత్మిక చైతన్యానికి మార్గనిర్దేశం చేస్తుందని ఈ జెండా ఆవిష్కరణ ప్రపంచానికి బలమైన సందేశాన్ని పంపిందని యోగి తెలిపారు.
అంతకు ముందు, రామ మందిర ప్రాంగణంలో వేద మంత్రాల పఠనం, ధార్మిక కార్యక్రమాల మధ్య రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాణ ప్రతిష్ఠ ద్వాదశిని ఘనంగా జరుపుకున్నారు,

## చిచ్చు రేపిన సల్మాన్ ఖాన్ చిత్రం
# 'బ్యాటిల్ ఆఫ్ గాల్వాన్'

భారత్, చైనా మధ్య గాల్వాన్ లోయ ప్రతిష్టంభన జరిగి ఐదేళ్లు గడిచిన తర్వాత, ద్వైపాక్షిక సంబంధాలు సాధారణ స్థితికి వస్తున్న తరుణంలో, సల్మాన్ ఖాన్ నటించిన 'బ్యాటిల్ ఆఫ్ గాల్వాన్' చిత్రం రెండు పొరుగు దేశాల మధ్య వివాదాస్పద అంశంగా మారింది. ఈ చిత్రం 2020లో భారత సైన్యంలోని 16 బీహార్ రెజిమెంట్ సైనికులకు, చైనా దళాలకు మధ్య జరిగిన గాల్వాన్ లోయ ఘర్షణల నేపథ్యంలో రూపొందింది.
సల్మాన్ ఖాన్, ఆయన తల్లి సల్మా ఖాన్ నిర్మించిన "బ్యాటిల్ ఆఫ్ గల్వాన్" ఏప్రిల్ 17న విడుదల కానుంది. ఇది శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ 3' పుస్తకంలోని ఒక కథ ఆధారంగా తెరకెక్కింది.



ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్, 16 బీహార్ రెజి మెంట్ కమాండింగ్ అధికారి అయిన కల్నల్ బిక్కు మల్ల సంతోష్ బాబు పాత్రలో నటిస్తున్నారు. చొర బాటుకు పాల్పడిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) దళాలతో పోరాడుతూ ఆయన మరణించారు.
శనివారం సల్మాన్ 60వ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టీజర్ విడుదలైంది. అందులో ఆ నటుడు సైనిక అధికారిగా, భారతీయ సైనికుల బృందంతో కలిసి, తమ వైపు దూసుకువస్తున్న పీఎల్ఏ సైనికులపై దాడి చేయడానికి సిద్ధంగా ఉండగా, నేపథ్యంలో "మేరా భారత్ దేశ్ మహాన్ హై" పాట వినిపిస్తుంది.
సల్మాన్ పాత్ర వాయిస్ ఓవర్‌తో ప్రారంభమయ్యే ఈ టీజర్, "సైనికులారా, గుర్తుంచుకోండి, మీకు గాయమైతే దానిని పతకంలా భావించండి, మరణం కనిపిస్తే దానికి వందనం చేయండి" అనే డైలాగ్‌తో మొదలవుతుంది.
ఇది ఇప్పటికే వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో 60 మిలియన్లకు పైగా వీక్షణలను పొందింది. చైనా అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ ఒక కథనంలో గాల్వాన్ లోయ వాస్తవ నియంత్రణ రేఖకు చైనా వైపున ఉందని తప్పుగా పేర్కొంది. జూన్ 2020 నాటి ఘర్షణలకు అది భారతదేశంపై బాధ్యత మోపుతూ, భారత దళాలు ఎల్ఏసిని దాటి వచ్చి పోరాటాన్ని రెచ్చగొట్టాయని పేర్కొంది.
"బాలీవుడ్ సినిమాలు గరిష్టంగా వినోదాత్మకమైన, భావోద్వేగాలతో కూడిన చిత్రీకరణను అందిస్తాయి. కానీ ఎంతటి సినిమాటిక్ అతిశయోక్తి కూడా చరిత్రను తిరిగి రాయలేదు లేదా చైనా సార్వభౌమ భూభాగాన్ని రక్షించాలనే పీఎల్ఏ సంకల్పాన్ని కదిలించలేదు" అని ఆ పత్రిక పేర్కొంది.
సల్మాన్ ఖాన్ నటించిన 'బ్యాటిల్ ఆఫ్ గాల్వాన్' చిత్రం "వాస్తవాలను వక్రీకరిస్తోందని" చైనా మీడియా ఆరోపించిన తర్వాత, భారతదేశంలో "కళా స్వేచ్ఛ" ఉందని, ఈ స్వేచ్ఛను ఉపయోగించుకుని సినిమాలు తీసే హక్కు చిత్రనిర్మాతలకు ఉందని మంగళవారం భారత్ స్పష్టం చేసిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.
"భారతదేశానికి సినిమా రూపంలో భావాలను వ్యక్తపరిచే సంప్రదాయం ఉంది. 1964లో 'హకీకత్' అనే సినిమా తీశారు. దాని ఇతివృత్తం 1962 నాటి ఇండో-చైనా యుద్ధం. ఇటీవల రెజాంగ్ లా పౌరాణిక యుద్ధంపై '120 బహదూర్' అనే మరో చిత్రం కూడా నిర్మించారు. సినిమాలు ఒక కళాత్మక వ్యక్తీకరణ, భారతదేశం దానిని పరిమితం చేయదు," అని ప్రభుత్వం స్పష్టం చేసింది.
"ఈ ప్రత్యేక చిత్రంపై ఏవైనా ఆందోళనలు ఉన్నవారు స్పష్టతల కోసం భారతదేశ రక్షణ మంత్రిత్వ శాఖను సంప్రదించవచ్చు. ఈ చిత్రంలో ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర లేదు," అని ఆ వర్గాలు తేల్చి చెప్పాయి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## సంక్రాంతి బరిలో అనగనగా ఒక రాజు

**అందరూ ఆదరించాలన్న నవీన్ పోలిశెట్టి**

'సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించే మా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం' అని కథా నాయకుడు నవీన్ పొలిశెట్టి అన్నారు. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామ నుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదలవుతున్న అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది' అన్నారు. 'ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరించాలని కోరుతున్నా' ..



## సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా

కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ **2026**కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.

## స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల



ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో

ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి - సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.



## సైకలాజికల్ హారర్ మూవీ హనీ

నవీన్ చంద్ర, దివ్య పిల్లై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబోతుందని, దివ్య పి÷-లై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్పబోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.'హనీ' సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హారర్ సినిమాలకి కరెక్ట్ సీజన్‌లో ఈ సినిమా రావడంతో మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

## కొందరు నా ఫెయిల్యూర్ కోరుకుంటున్నారు

**రాజాసాబ్ డైరెక్టర్ మారుతి వ్యాఖ్య**

సంక్రాంతి బరిలో నిలవనున్న 'ది రాజాసాబ్' ప్రచారంలో మారుతి బిజీగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ హారర్ కామెడీ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మారుతి ఒక ఆసక్తికర ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'మీరు విజయం సాధించకూడదని కొందరు కోరుకుంటున్నారు. ఈ సినిమాకు కూడా ఆదరణ రాకూడదని అనుకుంటున్నారు. వాళ్లు అలా ఎందుకు ఆలోచిస్తున్నారు' అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తున్నారని అన్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారు. పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకోవచ్చు. ఈర్ష్య, అసూయ మానవ నైజం. నేను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతోనే అలా అనుకుంటారు. నేను ఇప్పుడు చిన్న సినిమాల ఈవెంట్లకు వెళ్తున్నాను. ఒకవేళ నాకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ల భయం. వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారు కానీ.. నేను అలా ఆలోచించేవాడిని కాదు. ఈసారి కథ చెబుదామని నా దగ్గరకు వస్తే నేను పట్టించుకోనేమో.. అదే ఫెయిల్ అయితే మనల్ని చూస్తాడని వాళ్లు అనుకుంటున్నారని మారుతి అన్నారు. 'ది రాజాసాబ్' తర్వాత చిన్న సినిమా తీయాలనుకుంటే తీస్తాను. చాలా కథలు ఉన్నాయి.

అగ్ర నటుడితో తీశాను కదా.. అన్నీ ఆ స్థాయిలోనే తెరకెక్కించాలి అనే కోరికలు లేవు. నాకు కథ ముఖ్యం. ఏ హీరో సెట్ అవుతారు అనుకుంటే ఆయనతో తీస్తాను. ఎప్పుడూ పని ఉండాలని మాత్రం కోరుకుంటానని చెప్పారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**